క్లుప్తంగా

బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్‌ఐ మల్లయ్య

రామన్నపేట : రామన్నపేట ఎస్‌ఐగా మల్లయ్య బుధవారం బాధ్యతలను స్వీకరించారు. యాదగిరిగుట్టరూరల్ ఎస్‌ఐగా విధులు నిర్వహించి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఎస్‌ఐ లక్ష్మయ్య ఇటీవల చౌటుప్పల్‌కు బదిలీపై వెళ్లారు.

సంస్థాన్ నారాయణపురం ఎస్‌ఐగా జగన్



బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్‌ఐ జగన్

సంస్థాన్ నారాయణపురం: సంస్థాన్ నారాయణపురం ఎస్‌ఐగా జె. జగన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్‌ఐగా పనిచేసిన రాఘవేంద్ర బదిలీపై స్పెషల్ బ్రాంచ్‌కు వెళ్లారు.

ఎస్‌ఐ రాఘవేంద్రకు వీడ్కోలు

సంస్థాన్ నారాయణపురం: బదిలీపై వెళ్తున్న ఎస్‌ఐ రాఘవేంద్రకు బుధవారం పోలీస్ సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. పూల మాలలు వేసి సన్మానించారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐలు శ్రీనివాస్, శ్యాంసుందర్‌రెడ్డి, సూర్యనారాయణ, ఖయ్యుం, గిరిధర్, లింగారెడ్డి, నరేష్, పరశురాం, కార్తిక్, భవాని, జ్యోతి, సృజన, సాయి, నర్సింహా, సతీష్, వేణు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీల నియామకం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీసీతారామ చంద్రస్వామి దేవాలయ నూతన పాలకవర్గాన్ని నియమిస్తూ దేవాదాయ ధర్మాదాయ శాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆలయ కమిటీ చైర్మన్‌గా బొబ్బిళ్ల మురళి, సభ్యులుగా కాంశెట్టి చంద్రశేఖర్, పోలోజు శ్రీలతశ్రీనివాస్‌చారి, గుర్రం వెంకటేశం, తూర్పాటి నర్సింహ నియమితులయ్యారు. అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెంలోని శివమహా దేవాలయ చైర్మన్‌గా బండమీది ఎల్లయ్య, సభ్యులుగా బాతరాజు యాదయ్య, మందోరి నరేష్, బోసి అన్నపూర్ణ, బాతరాజు స్వామిలు నియమితులయ్యారు. నూతన కమిటీలకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు ఉన్నారు.

చౌటుప్పల్‌కు గోదావరి జలాలు తీసుకురావాలి

చౌటుప్పల్ : చౌటుప్పల్ మండలానికి పిలాయిపల్లి కాలువ ద్వారా గోదావరి జలాలు తీసుకురావాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం పట్టణ కేంద్రంలో జరిగిన మున్సిపల్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తంగడపల్లి చెరువులోకి చర్లగూడెం రిజర్వాయర్ ద్వారా నీటిని మళ్లించి తాగునీటి సమస్యను పరిష్కరించాలన్నారు. సమావేశంలో బండారు నర్సింహ, ఎండీ.పాష, ధర్మయ్య, దాసు, ధర్మారెడ్డి, స్వామి, ఈదయ్య, అంజిరెడ్డి, శ్రీనివాస్, మల్లేష్, జంగయ్య, కృష్ణ పాల్గొన్నారు.

గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

రామన్నపేట : గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాగిరి కిష్టయ్య అన్నారు. బుధవారం బదిలీపై వెళ్తున్న రామన్నపేట ఎక్సైజ్ సీఐ నాగలతను, నూతనంగా బాధ్యతలు చేపట్టిన బానోజీనాయక్‌ను బుధవారం ఆ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన గ్రామ పంచాయతీల్లో సొసైటీలు ఏర్పాటు చేసి లైసెన్స్‌లు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బావండ్లపల్లి బాలరాజు, బత్తుల లక్ష్మయ్య, కూనూరు మల్లేశం, పులి భిక్షం, మారగోని అశోక్‌గౌడ్, మల్లెపల్లి లక్ష్మయ్య, పల్సం అంజయ్య, మారగోని పెద్దులు, పల్లె సత్యం, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్‌షోను విజయవంతం చేయాలి

రామన్నపేట: బీజేపీ చేపట్టిన విజయ సంకల్ప యాత్రలో భాగంగా గురువారం మండలకేంద్రంలో నిర్వహించనున్న రోడ్‌షోను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కన్నెకంటి వెంకటేశ్వరాచారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రోడ్‌షోకు కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు. పార్టీ నాయకులు , కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు.

దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

యాదగిరిగుట్ట రూరల్: దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని యాదగిరిగుట్ట సీ.ఐ రమేష్ అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో ధార్ గ్యాంగ్ సూర్యాపేట పరిసర ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడుతున్నారన్నారు. ఈ గ్యాంగ్ ముఖ్యంగా ఊరు బయట ఉన్న ఇళ్లను దొంగతనం కోసం ఎంచుకుంటారని తెలిపారు. పోలీసులు గస్తీ పెంచినప్పటికీ రాత్రి సమయంలో గ్రామస్థాయిలో యువకులు స్వచ్ఛందంగా, ఆయా గ్రామాల్లో గస్తీ నిర్వహించాలన్నారు. అనుమానిత వ్యక్తులు కన్పిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. వేసవి కాలంలో ఆరుబయట నిద్రించొద్దన్నారు. ఊరికి వెళ్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి



కల్యాణలక్ష్మి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



గోరంటి శ్రీనివాస్‌రెడ్డికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణ కేంద్రానికి చెందిన 37 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కేవలం రెండున్నర నెలలు పూర్తకానేలేదు ప్రతిపక్షాలు ఆరు గ్యారంటీ స్కీమ్‌లను వెంటనే అమలు చేయాలని గగ్గోలు పెడుతున్నాయని విమర్శించారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం తొమ్మిదేళ్ల కాలంలో ఏ ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, రైతు రుణమాఫీ చేయలేదని విమర్శించారు. రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిందన్నారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఆర్థికంగా కుదుటపడటానికి కాస్త సమయం పడుతుందన్నారు. అసెంబ్లీలో మూసీ ప్రక్షాళన, సాగునీటి కాల్వల ఆధునీకరణపై ప్రస్తావించానన్నారు. యునెస్కో చేత హెరిటేజ్ విలేజ్ గా అంతర్జాతీయ అవార్డు పొందిన భూదాన్‌పోచంపల్లిలో మినీ ట్యాంకు బండ్ నిర్మాణం కోసం ఇటీవల హెచ్‌ఎండీఏ కమిషనర్‌కు కలిసి విన్నవించానని. తెలిపారు. ప్రభుత్వం నుంచి అధిక నిధులు మంజూరు చేయించి ఈ ప్రాంత అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మాద్గుల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, వైస్‌ఎంపీపీ పాక వెంకటేశ్, మున్సిపల్ వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి, తహసిల్దార్ శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ వీరారెడ్డి, కౌన్సిలర్ బోగ భానుమతివిష్ణు, ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షురాలు బత్తుల మాధవిశ్రీశైలంగౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, డీటీ నాగేశ్వర్‌రావు, ఆర్‌ఐ వెంకట్‌రెడ్డి, నర్సింహారెడ్డి, నాయకులు తడక వెంకటేశం, పాక మల్లేశ్, భారత లవకుమార్, సామ మోహన్‌రెడ్డి, మర్రి నర్సింహారెడ్డి, కళ్లెం రాఘవరెడ్డి, గునిగంటి రమేశ్, బందారు ప్రకాశ్‌రెడ్డి, మెరుగు శశికళ, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు పలువురు నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని జలాల్‌పురం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు , రైతు సమన్వయన మితి జిల్లా కో ఆర్డినేటర్ గోరంటి శ్రీనివాస్‌రెడ్డి 50 మంది ముఖ్య అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాక మల్లేశ్, బ్లాక్ కాంగ్రెస్‌అధ్యక్షుడు తడక వెంకటేశం, గ్రామశాఖ అధ్యక్షుడు నక్క శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా నాయకులు మర్రి నర్సింహారెడ్డి, పడమటి భూపాల్‌రెడ్డి, మలిపెద్ది అంబరీష్‌రెడ్డి, జిల్కపల్లి దర్శన్‌రెడ్డి, పాలకూర్ల ఆగయ్య, కేసారం నరేందర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, పిట్ట శ్రీనివాస్‌రెడ్డి, మోడెపు శివరాజ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండలంలోని జిబ్లక్‌పల్లి, వంకమామిడి గ్రామాల్లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పాక మల్లేశ్, డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మోహన్‌రెడ్డి, సామ మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచులు చిన్నలచ్చి లింగస్వామి, బొడిగె శంకరయ్య, ఆర్ల శంకర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై 'ప్రజావేదిక'



మాట్లాడుతున్న ఎంపీపీ నరాల నిర్మల

భువనగిరి రూరల్ : మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పనులపై చేపట్టిన తనిఖీల నివేదికలపై బుధవారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో ప్రజావేదికను నిర్వహించారు. అదనపు డీఆర్‌డీఓ సురేష్ సమక్షంలో మండలంలోని అన్ని గ్రామాల్లో చేపట్టిన ఉపాధి హామీ పనులకు సంబంధించిన నివేదికలను గ్రామాల వారీగా చదివి వినిపించారు. పంట కల్లాలు, క్రీడా ప్రాంగణాల పనులపై మొత్తం రూ.2,47,844ల మెటీరియల్‌లో అవకతవకలు ఏర్పడినట్లు అధికారులు గుర్తించారు. పొరపాట్లకు కారణమైన ఈసీలు, ఐదుగురు టెక్నికల్ అసిస్టెంట్లు, ఇద్దరు కంప్యూటర్ ఆపరేటర్లు, పంచాయతీ కార్యదర్శులకు నోటీసులు జారీ చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి మాట్లాడుతూ ఉపాధిహామీ పథకంలో అడిగిన వెంటనే కూలీలకు పని కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ అనురాధ, ఏపీడీ శ్యామల, జెడ్పీటీసీ సుబ్బూరు బీరుమల్లయ్య, వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, ఏపీఎం అహ్మద్ అలీ, చెన్నకేషవ, ఏబీఎం ఆదిత్య, ఏపీఓ బాలస్వామి, ఈసీ రాజశేఖర్, ఎంపీటీసీలు బొక్క కొండల్‌రెడ్డి, కృష్ణాగౌడ్, అంజత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరును ఆదర్శంగా తీర్చిదిద్దుతా



రోడ్డును పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ ఐలయ్య

తుర్కపల్లి: ఆలేరు నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ప్రభుత్వ వి ప్ బీర్ల అయిలయ్య అన్నారు. మండలంలోని ముల్క లపల్లి నుంచి గొల్లగూడెం వరకు జరుగుతున్న రోడ్డు పనులను బుధవారం ఆయన పరిశీలించారు. సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడి రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. అంతకు ముందు మండల కేంద్రంలో జీఎమ్మార్ వెంచర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శంకర్‌నాయక్, మాజీ ఎంపీపీ బోరెడ్డి రాంరెడ్డి, డాక్టర్ చెన్నకిష్టయ్య, ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్‌యాదవ్, మోహన్‌బాబనాయక్, నాయకులు రాజయ్య, డీసీసీ ఉపాధ్యక్షుడు భాస్కర్‌నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్‌రెడ్డి, బాలుయాదవ్, రాజారాంనాయక్, వినోద్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా మల్లికార్జునస్వామి కల్యాణం



ధ్వజస్తంభం వద్ద పూజలు నిర్వహిస్తున్న భక్తులు



కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు

రామన్నపేట : మండలంలోని సిరిపురం గ్రామంలో శ్రీ భ్రమరాంభికా సమేత మల్లికార్జునస్వామి కల్యాణ మహోత్సవాన్ని బుధవారం కనులపండువగా నిర్వహించారు. నాగార్జున ఆచార్యుల ఆధ్వర్యంలో గణపతి పూజ అనంతరం స్వామివారికి మహా రుద్రాభిషేకం నిర్వహించారు. శైవాగమ శాస్త్రం ప్రకారం గాయత్రీధారణ, జీలకర బెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు పోసే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మహిళలు వడిబియ్యం పోసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయచైర్మన్ ఏళ్ల నాగమణి బుచ్చిరెడ్డి, ధర్మకర్త రాజశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ బడుగు రమేష్,రాపోలు నర్సింహ, అప్పం రామేశ్వరం, రాపోలు రమేష్, బల్గూరి అంజయ్య,దాసిరెడ్డి శ్రవన్, వెంకటరమణారెడ్డి, పున్న వెంకటేశం పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతర పోరాటం



డైరీ, క్యాలెండర్ అందజేస్తున్న సుంకరి భిక్షంగౌడ్

రామన్నపేట : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పీఆర్‌టీయూ రాజీలేని పోరాటం చేస్తుందని పీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షంగౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని పలు పాఠశాలలను ఆయన సందర్శించారు. డైరీ, క్యాలెండర్‌లను ఆవిష్కరించి ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఆయనవెంట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, నల్లగొండ జిల్లా ప్రధానకార్యదర్శి బత్తిని భాస్కర్‌గౌడ్, రాష్ట్ర నాయకురాలు దుర్గాబాయి, ఉపేందర్‌జీ, జనగాం వెంకన్నగౌడ్, రెబల్లి శరత్, పంతంగి కరుణాకర్, గోపి తదితరులు పాల్గొన్నారు.

నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి



సంతకాల సేకరణ చేపడుతున్న నాయకులు

భువనగిరిటౌన్ : నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని ఏఐఎస్‌ఎఫ్ మాజీ నాయకుడు బట్టు రామచంద్రయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ అన్నారు. నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా జిల్లా కేంద్రంలోని విజేత డిగ్రీ కళాశాల ఎదుట ఏర్పాటు చేసిన సంతకాల సేకరణ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. విద్యా ప్రైవేటీకరణ కోసమే నూతన విద్యా విధానాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందని ఆరోపించారు. జాతీయ విద్యా విధానంతో విద్యార్థులు నాణ్యమైన విద్యను పొందే హక్కును కోల్పోతారన్నారు భిన్నత్వంలో ఏకత్వానికి బదులు హిందుత్వ రాజ్యాన్ని స్థాపించడానికి బాటలు వేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు సూరారం జానీ, మారుపాక లోకేష్, రామ్, పాక చందు, పల్లవి, స్వాతి, ఉమా, రవళి, సంధ్య, మణికంఠ, సూర్య పాల్గొన్నారు.

వార్షిక పరీక్షలపై అవగాహన

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వార్షిక పరీక్షలపై, స్ట్రెస్ మెనేజ్‌మెంట్ అండ్ టోబాకో పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి శ్రీవాణి మాట్లాడుతూ పరీక్షలపై భయం, ఒత్తిడిని జయిస్తే ఉత్తమ ఫలితాలు సాధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రంజిత్, ప్రిన్సిపల్స్ విజయభాస్కర్‌రెడ్డి, నరేశ్‌కుమార్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రాజారెడ్డి, ఇందిర, వైద్యసిబ్బంది లక్ష్మణ్‌బాబు, లత పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చేనేత సమస్యలు పరిష్కరించాలని వినతి

మోత్కూరు : చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేనేత సంఘం నాయకులు బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన విజయసంకల్ప యాత్రలో పాల్గొన్న బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటెల రాజేందర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. చేనేత కార్మికులకు ముద్ర రుణాలు వయస్సుతో నిమిత్తం లేకుండా పెన్షన్ ఇప్పించాలని, వర్క్‌షెడ్ కోసం రూ.10 లక్షల రుణం ఇప్పించాలని కోరారు. చేనేత సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. మారన్ సబ్సిడీ 15శాతం నుంచి 20శాతానికి పెంచాలన్నారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షుడు పసునూరి యాదయ్య, ప్రధాన కార్యదర్శి పోచం కన్నయ్య, డైరెక్టర్లు జెల్ది సోమయ్య, గుర్రం అంబదాస్, గుండు ప్రసాద్, వారాల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులుగా..



భువనగిరి : స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు

భువనగిరి : పట్టణంలోని శ్రీ గాయత్రి బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు అధ్యాపకులుగా, ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా వ్యవహరించి అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సింగబోయిన మల్లేశం, అధ్యాపకులు పి వేణురెడ్డి, శ్రీకాంత్, బి నగేష్, రమేష్, టీ శ్రవణ్‌కుమార్, స్టీఫెన్, ఎం నవీన్, పట్టాభీ, ఎల్ శంకర్, మధు, ప్రసన్న, మౌనిక తదతరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని జనగాం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా వ్యవహరించి అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శేఖర్ ఉపాధ్యాయులు ఆర్. గోవర్ధన్‌రెడ్డి, కె.ఉమాశ్రీ, ఎం . సంధ్యారాణి, అబ్దుల్‌ఘని పాల్గొన్నారు.



సంస్థాన్‌నారాయణపురం : జనగాం గ్రామంలో..

నేరాల నియంత్రణకు సహకరించాలి



అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ రమేష్

బీబీనగర్: నేరాల నియంత్రణకు ప్రజలు సహకరించాలని ఎస్‌ఐ రమేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బుధవారం నేరాల నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనుమానితులు సంచరిస్తే పోలీస్‌లకు సమాచారం ఇవ్వాలని అన్నారు. యువత సన్మార్గంలో నడవాలన్నారు. ఆ యన వెంట పలువురు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఆలయ పునః ప్రారంభ వేడుకలు



పూజలు నిర్వహిస్తున్న గ్రామస్తులు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో శ్రీ కనకదుర్గ దేవి ఆలయ పున ః ప్రారంభ వేడుకలు కొనసాగుతున్నాయి. వేడుకల్లో భాగంగా బుధవారం శ్రీపుష్పగిరి పీఠాధిపతులు మదనభినోద్దండ విద్యా శంకరభారతీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం గోపూజ, మండప దే వతాపూజలు, అధివాస హోమం, కళాన్యాస హోమం, పుష్పాధివాసం, శయ్యాదివాసం, బలిహారణం, తీర్థ ప్రసా వితరణ కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ పునర్నిర్మాణ దాతలు ఏనుగు సురేందర్‌రెడ్డి–సునందిని దంపతులు, ఎంపీటీసీ యాస కవిత, మాజీ జెడ్పీటీసీ పూర్ణచందర్‌రాజు, మాజీ సర్పంచ్‌లు జన్నాయికోడె నగేష్, యాస లక్ష్మారెడ్డి, యాస ఇంద్రారెడ్డి, గడ్డం దశరథ గౌడ్, పోతగాని మల్లేశం గౌడ్, గజరాజు కాశీనాథ్, మురారిశెట్టి మల్లేశం, గుండెగాని అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి



సమావేశంలో పాల్గొన్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

ఆలేరురూరల్ : అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ఎంపీపీ జి.అశోక్ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వేసవి కాలం దృష్ట్యా నీటిఎద్దడి లేకుండా ముందుస్తు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అనంతరం అధికారులు ప్రగతి నివేదికను చదివి వినిపించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాజుల లావణ్యవెంకటేష్, ఎంపీడీఓ సత్యనాద్‌ప్రసాద్, కార్యదర్శులు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

వలిగొండ : మండలంలోని అరూరుకు గ్రామానికి చెందిన మహ్మద్ ఖలీల్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. తుమ్మల నర్సయ్య సేవా సమితి సభ్యులు బుధవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.12 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మల శ్రీనివాస్, తుమ్మల సంతోష్ ,తుమ్మల మధుసూదన్, మురళి,బండారు నరసింహారెడ్డి, కసర బోయిన లింగయ్య, పిట్టల సుధాకర్ ,చెమ్మయ్య, చంద్రయ్య, ఆవుల సత్యనారాయణ, సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రానికి చెందిన మహేశ్వరం నరేందర్ అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి బుధవారం నరేందర్‌తో పాటు పదవ తరగతి చదువుకున్న మిత్రులు స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్‌రావుతో కలిసి రూ. 10వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ కొయ్యడ సైదులు, శ్రీనివాస్, సొప్పరి శంకర్, నలపరాజు చంద్రశేఖర్ పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.



వలిగొండ : ఆర్థికసాయం అందజేస్తున్న సేవా సమితి సభ్యులు

ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛ కార్మికులను నియమించాలి



వినతిపత్రం అందజేస్తున్న టీఎస్‌యూటీఎఫ్ నాయకులు

భువనగిరి రూరల్ : ప్రభుత్వ పాఠశాలల్లో స్వచ్ఛ కార్మికులను నియమించాలని కోరుతూ టీఎస్‌యూటీఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. పెండింగ్ బిల్స్‌ను వెంటనే విడుదల చేయాలని, పపీపీఆర్సీ వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండే విధంగా చూడాలని వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్షుడు మురళి, ప్రధాన కార్యదర్శి సో మ సత్తిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు సంగు వనిత, మెతుకు సైదులు, కలకోట రాజగోపాల్ పాల్గొన్నారు.

డిప్యూటీ తహసీల్దార్‌కు సన్మానం

భువనగిరి రూరల్ : డిప్యూటీ తహసీల్దార్‌గా బదిలీపై వచ్చిన కోట్ల కళ్యాణ్ బుధవారం మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు ఎండీ.ఇంతియాజ్ అహ్మద్ సన్మానించారు. కార్యక్రమంలో మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ఎండీ.ఇస్తియాక్ అహ్మద్, ఎండీ సిరాజ్, ఎండీ జావెద్, గయాజ్ పాల్గొన్నారు.

సోమనాథేశ్వర రథయాత్ర

బీబీనగర్: మండలంలోని కొండమడుగు, మహాదేవ్‌పురం, రాయరావుపేట, జమీలాపేట గ్రామాల్లో బ్రహ్మకుమారీస్ మెడిటేషన్ సెంటర్ ఆధ్వర్యంలో బుధవారం సోమనాథేశ్వర వజ్రలింగ దర్శన రథయాత్రను నిర్వహించారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ నిర్వాహకులు దీదీ, ఎంపీపీ సుధాకర్‌గౌడ్ పాల్గొన్నారు.



రథయాత్రలో పాల్గొన్న బ్రహ్మకుమారీస్

విద్యార్థులకు ప్రశంసా పత్రాలు

రాజాపేట : శ్రీ సత్యసాయి సేవా సంస్థ తెలంగాణ విభాగం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, రాజాపేట బాలిక ఉన్నత పాఠశాల, శ్రీ సరస్వతీ కళాశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. బుధవారం ఆ సంస్థ నిర్వాహకులు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్‌కుమార్, ప్రేమ్‌సాయి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ దళితమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఏలూరి శ్యామ్



ఏలూరి శ్యామ్

రామన్నపేట : బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా రామన్నపేట మండలం మునిపంపుల గ్రామానికి చెందిన ఏలూరి శ్యామ్‌ను నియమిస్తూ బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

భువనగిరి రూరల్ : మండలంలోని బండసోమారం గ్రామంలో బుధవారం షిర్డీ సాయిబాబా దేవాలయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో భోజన శాల గది నిర్మాణం కోసం రావి సుమతి నర్సింహారెడ్డి రూ.2 లక్షల 50 వేలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రావి సుమతి నర్సింహారెడ్డి, చైర్మన్ రావి రాజేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ కాటిక జంగయ్య, రావి వెంకట్‌రెడ్డి, నల్లమాస అశోక్, నాణెం కష్ణాగౌడ్, మజ్జిగ సంతోష్, కనకరాజు, అశోక్, నర్సింహ, శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

వలిగొండ : మండలకేంద్రంలోని బస్టాండ్ సమీపంలో బుధవారం ఎస్సై మహేందర్ లాల్ తన సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సరైన పత్రాలు లేని 30 వాహనాలను సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు.

కర సేవకులకు ఎంపీ టికెట్లు ఇవ్వాలి

భువనగిరి : పార్లమెంట్ ఎన్నికల్లో కర సేవకులకు బీజేపీ ఎంపీ టికెట్లు ఇవ్వాలని శివసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూస శ్రీనివాస్ అన్నారు. బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అయోధ్య రామాలయం కోసం ఎంతో కృషి చేసిన కర సేవకులను బీజేపీ గుర్తించి వారికే ఎంపీ టికెట్లు ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో బసంతి జ్ఞానేశ్వర్, అమిల్, రాకేష్,బాలేశ్వర్,బండారు సుమన్ తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ఇంద్రియాల గ్రామంలో బుధవారం బండి దయాకర్ చారిట్రబల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థులకు మాజీ సర్పంచ్ బండి బాలమ్మ చేతుల మీదుగా స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గురునాథం, ఉపాధ్యాయులు నీరజ, శివపార్వతీ, లక్ష్మణ్‌నాయక్, జగదీశ్వర్, వెంకటేశ్, విద్యార్థి నాయకులు రెవెల్లి అశోక్, మహేశ్, నక్క అరవింద్, తోట శివ, భరత్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆవిర్భావ దినోత్సవం

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం గౌరవ అధ్యక్షుడు మాటూరి బాలరాజు సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షు డు సురుపంగా ప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్, జిల్లా కోశాధికారి బొల్లేపల్లి స్వామి, కన్వీనర్ కొత్త లలిత, జిల్లా ఉపాధ్యక్షులు పాక వెంకటేష్, మురళి నాయక్, జోకు స్వామి, మనోహర ఉపేందర్ రెడ్డి, రంగా సంతోష్, గ్యార సరిత పాల్గొన్నారు.

లైబ్రరీ గది నిర్మాణానికి విరాళం

భువనగిరి : పట్టణంలోని శ్రీ లక్ష్మీ నర్సింహా స్వామి డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ గది నిర్మాణం కోసం బుధవారం తీన్మార్ మల్లన్న రూ.2 లక్షల విరాళాన్ని బుధవారం కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్‌కు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, నాయకులు తదితరులు ఉన్నారు.